సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి ...

మంగళవారం 04 మార్చి
2025 , పేజీలు 04

అదిలాబాద్ - మంచిర్యాల
తెలుగు దినపత్రిక
సూర్య
www.suryaa.com
★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్




# ఆర్థిక సంవత్సరం ముగింపు ప్రక్రియ పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలలో బడ్జెట్, నిధుల వినియోగం తదితరాల సంబంధిత ఆర్థిక సంవత్సరం ముగింపు ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ముఖ్య ప్రణాళిక అధికారి సత్యంతో కలిసి మున్సిపల్ కమీషనర్లు, ఈ.ఈ. లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో ఆర్థిక సంవత్సరం ముగింపుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ శాఖల పరిధిలో కేటాయించిన అభివృద్ధి పనుల నిర్వహణ కొరకు మంజూరైన నిధులు, ఖర్చుల వివరాలు, గుత్తేదారులకు కేటాయించిన పనుల వివరాలు,ఖర్చులు,జి.ఎస్.టి.,ఇతర పూర్తి వివరాలతో నివేదిక రూపొందించాలని తెలిపారు. శాఖల వారిగా అభివృద్ధి, సంక్షేమ పనులకు కేటాయించిన నిధులు పూర్తి స్థాయిలో ఖర్చు చేసి పనులు పూర్తి చేసినట్లయితే నిర్ధారణ చేసి 5రోజులలోగా ధృవపత్రం సమర్పించాలని,డి.ఎం.ఎఫ్.టి. నిధుల నుండి పనుల సంబంధించి పనుల కొరకు నిబంధనల ప్రకారం అడ్వాన్సు విడుదల చేసుకోవాలని,లేకపోతే నిధులు తిరిగి అందించాలని తెలిపారు. జిల్లాలో చేపట్టిన సంక్షేమాభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని,సంబంధిత బిల్లులు సమర్పించాలని, మార్చి-2025 ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా నిధుల విడుదల, పనుల పురోగతి, ఇతర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి పూర్తి స్థాయిలో నివేదిక అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రబీ పంట సాగుకు నీరు అందించాలి

## - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

**ఆసిఫాబాదు,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రాజెక్టులు, చెరువుల క్రింద సాగు చేసే పంటలకు నీరు




అందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ, నీటిపారుదల,విద్యుత్ శాఖల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు,సాగునీటి శాఖ అధికారులు,వ్యవసాయ, విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువులు,వ్యవసాయ బోరుబావుల క్రింద సాగు అయ్యే రబీ సీజన్ పంటలకు సాగునీటిని అందించేందుకు అధికారులు సమన్వయంతో ( మిగితా..2లో )

### చాణక్య హై స్కూల్ తరంగ్ 2025

### - అంగరంగ వైభవంగా పాఠశాల వార్షికోత్సవం

**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కొండాపూర్ లో గల చంద్రశేఖర్ కన్వెన్షన్ హాల్ లో చాణక్య హై స్కూల్ తరంగ్ 2025, వార్షికోత్సవం శనివారం మధ్యాహ్నం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆయన మాట్లాడుతూ సరస్వతీ తల్లి కొలువుదిరిన జిల్లా నిర్మల్ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు.ప్రతి విద్యార్థి చిన్ననాటి నుంచి క్రమశిక్షణతో శ్రమిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.చాణక్య హై స్కూల్ డైరెక్టర్ల ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి టి. రామా రావు, మండల విద్యాధికారి జి. నాగేశ్వరరావు, జిల్లా సైన్స్ అధికారి వి. వినోద్ కుమార్, జిల్లా పరీక్షల విభాగం ఇంచార్జ్ వి. భాను మూర్తి,పాఠశాల డైరెక్టర్లు సి.హెచ్ వెంకట్ రెడ్డి, టి. ప్రమోద్ రావు,ఏ. ప్రభాకర్, కే. శంకర్, పాఠశాల ప్రిన్సిపాల్ ఏ. హరీష్ కుమార్, జిల్లా ట్రాస్మా అధ్యక్షుడు పి.చంద్రా గౌడ్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.









### రెండు క్వింటాళ్ల 74 కిలోల నిషేధిత

# పత్తి విత్తనాలు స్వాధీనం

### - ఐదుగురిపై కేసు నమోదు- ఒక ద్విచక్ర వాహనం సీజ్

**భీమిని ,సూర్య మేజర్ న్యూస్**

భీమిని మండలంలోని మల్లేడి క్రాస్ రోడ్ వద్ద సోమవారం ఉదయం 8 గంటల 30 నిమిషాల ప్రాంతంలో వాహనాలు తనిఖీ చేస్తున్న సందర్భంగా అనుమానస్పదంగా వెళుతున్న ద్విచక్ర వాహనం పల్సర్ బైక్ టీఎస్ 20బి 2977 ఆపి తనిఖీ చేయగా 40 కిలోల గ్లైసిల్ నకిలీ



పత్తి విత్తనాలు ఉన్నట్లు గుర్తించడం జరిగిందని వాటిని స్వాధీనం చేసుకొని పురుషోత్తం అనే వ్యక్తిని విచారించగా గుంటూరు జిల్లాకు సంబంధించిన సురేష్ అనే వ్యక్తి దగ్గర నుండి పత్తి విత్తనాలు తీసుకొచ్చినట్టు తెలిపాడు. సురేష్ నేరుగా దైవం ఉండడానికి చెందిన పురుషోత్తముకు పత్తి విత్తనాలు సరఫరా చేశాడని అక్కడి నుండి వడల గ్రామానికి తరలిస్తుండగా పట్టుబడ్డన ఐదుగురి దగ్గరనుండి రెండు క్వింటాళ్ల 74 కిలోల నిషేధిత పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకొని దహగ మండలం హత్తిని గ్రామానికి చెందిన రాజన్న ఇంటి వద్ద రెండు క్వింటాళ్ల ఇరవై ఏడు కిలోలు పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకొని. ఐదుగురిపై . సురేష్ పురుషోత్తం పోశం డోంగ్రి కృష్ణ మరియు రాజన్నల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ తెలిపారు.


### యాసంగిలో పంటలకు సాగునీటిలో

# ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

### - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్**

యాసంగిలో పంటలకు సాగునీటిలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం హైదరాబాదు సచివాలయం నుంచి యాసంగిలో సాగు నీరు, వసతి గృహాల తనిఖీ, సింగిల్



యూసేజ్ ప్లాస్టిక్ నిషేధం, తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, యాసంగిలో సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాల వారీగా సాగు చేస్తున్న పంటల విస్తీర్ణానికి సంబంధించి వివరాలను కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ వసతి గృహాలను జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామ, మండల స్థాయి కార్యాలయాలలో మొదలుకొని, జిల్లాస్థాయి కార్యాలయాలలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని ఆదేశించారు.కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, వేసవిలో పంటలకు సాగు నీటిని అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బోరు బావుల ఆధారిత పంట పొలాల రైతులకు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేసే విధంగా ఇప్పటికే అధికారులతో సమావేశం నిర్వహించి తగు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

మిగితా..2లో

## అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా
# ఆధునిక సాంకేతిక విద్య జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**
ఆధునిక సాంకేతిక విద్యా ప్రమాణాలను మరింత పెంపొందించి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అభ్యర్థులకు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో, మంచిర్యాల పట్టణంలోని ఐ. టి . ఐ. కళాశాల ప్రాంగణంలో కొనసాగుతున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక విద్యా ప్రమాణాలతో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా నేటి పోటీ ప్రపంచంలోని సాంకేతికను అభ్యర్థులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా ఆధునిక రంగాలలో అభ్యర్థులకు ఉపయోగపడే విధంగా వివిధ అత్యాధునిక సాంకేతికత కోర్సులను అందించడం జరుగుతుందని, వృత్తి విద్యా కోర్సులలో శిక్షణ అందించి ఉపాధి పొందేలా అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఐ.టి.ఐ. కళాశాల ప్రిన్సిపల్ రమేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రబీ పంట సాగుకు నీరు అందించాలి
### - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

మొదటి పేజీ తరువాయి...
చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సీజన్ లో ఒక ఎకరం కూడా ఎండిపోకూడదని, వచ్చే 15 రోజులు చాలా కీలకమైన సమయమని అన్నారు. ప్రాజెక్టుల నుండి చెరువులను నింపాలని, విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా పర్యవేక్షించాలని, సాగు నీటిని చాలా జాగ్రత్తగా వినియోగించుకోవాలని, వృధా చేయకూడదని తెలిపారు. తహసిల్దార్, నీటిపారుదల శాఖ ఎ. ఈ., మండల వ్యవసాయ శాఖ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసుకోవాలని, త్రాగునీరు, సాగునీరుకు ఎలాంటి





ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. జిల్లాలలో గల ప్రతి గురుకులాన్ని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న నూతన మెనూ అమలుపై తనిఖీలు నిర్వహించాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రావు, విద్యుత్ శాఖ ఎస్. ఈ. శేషరావు, నీటిపారుదల శాఖ ఈ.ఈ.లు ప్రభాకర్, గుణవంత్ రావు,జిల్లా గ్రామీణాభివద్ధి అధికారి దత్తారాం, సాగునీటి శాఖ అధికారులతో హాజరయ్యారు.

## ఎంబడి మధు కుమారుడి వివాహానికి హాజరైన బోరంచు శ్రీకాంత్

**మావల,సూర్య మేజర్ న్యూస్**
ఆదిలాబాద్ పట్టణంలోని తనీషా గార్డెన్‌లో జరిగిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎంబడి మధు కుమారుడు ఎంబడి విష్ణు వివాహానికి



హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి. ఆయన వెంట మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు వేముల, రంజిత్ రెడ్డి,రెండ్ల రాజన్న , పరాంకుశం వెంకటేష్,కొత్తపెల్లి అదేళ్లు,ఆదిత్య (బబ్లు) తదితరులు పాల్గొన్నారు.

## ట్రేడ్స్ మెన్స్ ల మెరుగైన హక్కుల సాధనకై కృషి చేస్తాం

**శ్రీరాంపూర్, సూర్య మేజర్ న్యూస్:**
సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ట్రేడ్స్ మేన్స్ శ్రీరాంపూర్ బ్రాంచ్ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ ట్రేడ్స్ మెన్స్ సోదరులకు మెరుగైన హక్కులు సాధించడానికి ఏఐటియుసి కృషి చేస్తుందని ట్రేడ్స్ మేన్స్ అనుభవిస్తున్న హక్కులను ఏఐటియుసి సాధించి పెట్టినవేనని అన్నారు. అదేవిధంగా ట్రేడ్స్ మెన్స్ సోదరులు మెడికల్ అన్ ఫీట్ అయితే సూటబుల్ జాబ్ ఇవ్వాలని ట్రేడ్ మెన్స్ సోదరులకు పర్మినెంట్ హెల్పర్ను కేటాయించాలని, ఏరియా ఫిక్సేషన్ చేయాలని, మెరుగైన చార్జ్ అలవెన్స్ డిసిగ్నేషన్ మార్పు కొరకు యాజమాన్యంతో మాట్లాడి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం ట్రేడ్స్ మెన్స్ సబ్ కమిటీ ఏఐటియుసి శ్రీరాంపూర్ బ్రాంచ్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. బ్రాంచ్ కార్యదర్శి ఎం. రాజేంద్రప్రసాద్, బ్రాంచ్ ఉపాధ్యక్షులు నాగభూషణం, సహాయ కార్యదర్శిగా టి.సురేష్, చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆళ్ల వెంకటరెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా రంగు రమేష్, మురళి, పద్మరాజు, జె. శ్రీనివాస్, కే. సాగర్, మల్లెత్తుల శ్రీనివాస్, ముత్యాల శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముష్కి సమ్మయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కే బాజీ సైదా, బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, జిఎం కమిటీ చర్చల ప్రతినిధి బుచ్చయ్య, ఫిట్ కార్యదర్శిలు మురళి చౌదరి, సంఘం సదానందం, మారుపెల్లి సారయ్య, తదితరులు పాల్గొన్నారు.




## శ్రీశ్రీశ్రీ త్రిశక్తి అష్టలక్ష్మి కామాఖ్య విగ్రహ ప్రతిష్టాపన
### - భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందండి- ఆలయ పూజారి సతీష్ భవాని

**మందమర్రి, సూర్య మేజర్ న్యూస్.**



పట్టణంలోని పాత బస్టాండ్, బురదగూడెంకు మధ్యలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ త్రిశక్తి అష్టలక్ష్మి కామాఖ్య దేవాలయంలో మంగళ, బుధ,గురువారాలలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు జరుగుతున్నాయని, ఇట్టి మహోత్సవంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ పూజారి సతీష్ భవాని కోరారు. సోమవారం పట్టణ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో నూతనంగా నిర్వహించిన కామాఖ్య ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలను ఆరు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలలో పాల్గొంటే ఎంతో పుణ్యం లభిస్తుందని, గత 12 జన్మలలో చేసిన పాపాలు తొలగిపోతాయని సూచించారు. శివరాత్రి పర్వదినం నుండి మూడు రోజులపాటు తాంత్రిక సాంప్రదాయంలో తర్వాత మూడు రోజులు వైదిక సంప్రదాయంలో పూజలు నిర్వహించి విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా ఎవరైనా నాలుగు ఐదు ఆరు తారికులలో వైదిక సాంప్రదాయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, పూజా కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ నెల 6 వ తారీఖున బ్రహ్మ ముహూర్తంలో ఉదయం నాలుగు గంటలకు ఆలయంలో యంత్ర ప్రతిష్టాపన, విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభ స్థాపన, అనంతరం 11 గంటలకు మహా కుంభాభిషేకం, మహా పూర్ణాహుతి, బలి ప్రధానం అనంతరం అన్న సంతర్పణ నిర్వహించడం జరుగుతుందన్నారు. మూడు రోజులపాటు అత్యంత వైభవంగా భక్తి ప్రవృత్తులతో నిర్వహించనున్న కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కరుణా కటాక్షాలు పొందాలని ఆలయ పూజారి సతీష్ భవాని కోరారు.

## థైక్వాండో పోటీల్లో బెల్లంపల్లి, తాండూర్ విద్యార్థుల ప్రతిభ

**బెల్లంపల్లి, మార్చి 03, సూర్య మేజర్ న్యూస్:**
హైదరాబాద్ లోని యూసుఫ్ గూడా కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో ఈనెల 1,2 తేదీలలో జరిగిన ఓపెన్ స్టేట్ లెవెల్ టైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలలో మంచిర్యాల జిల్లాకు చెందిన పలువురు విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారని, టైక్వాండో ప్రెసిడెంట్ సిద్ధమల్ల చిరంజీవి, జనరల్ సెక్రెటరీ బోగే రాజేష్ తెలిపారు. తాండూర్ విద్యా భారతి హై స్కూల్ నుండి శివ చరణ్ స్పారింగ్ విభాగంలో బ్రాంచ్ మెడల్,సాత్విక్ స్పారింగ్ విభాగంలో సిల్వర్ మెడల్, బెల్లంపల్లి లోటస్ స్కూల్ కు చెందిన రోషన్ సాయి, సిఓఈ రెసిడెన్షియల్ స్కూల్( బాయ్స్) బెల్లంపల్లికి చెందిన దుర్గం ఓంనాథ్ సిల్వర్ మెడల్, బాలికల సీనియర్ విభాగంలో సుబ్బారావు పల్లికి చెందిన శ్వేత గోల్డ్ మెడల్, వేమనపల్లి కి చెందిన శ్రావణి సిల్వర్ మెడల్ సాధించారు. వీరిని టైక్వాండో స్టేట్ సెక్రటరీ ఏ. ప్రవీణ్ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా సిఓఈ బాయ్స్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ దూట శ్రీధర్, విద్యా భారతి హై స్కూల్ ప్రిన్సిపాల్ శరత్ విద్యార్థులను అభినందించారు.




## యాసంగిలో పంటలకు సాగునీటిలో
# ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి
### - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

మొదటి పేజీ తరువాయి...
జిల్లాలోని 57 ప్రభుత్వ వసతి గృహాలలో ఇప్పటికే అదనపు కలెక్టర్ తో కలిసి పలు వసతి గృహాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో భాగంగా ప్రభుత్వ వసతి గృహాల్లో గుర్తించిన చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించినట్లు తెలిపారు. వసతిగృహాలకు ప్రత్యేక అధికారులను నియమించి వారానికి రెండుసార్లు విద్యార్థుల తో కలిసి



భోజనం చేసే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వసతిగృహాలలో బాలశక్తి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరికీ పలు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ నిషేధానికి చర్యలు చేపట్టామన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా నివారించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నీటి కొరత ఉన్న ప్రాంతాల ప్రజలకు ట్యాంకర్ల ద్వారా త్రాగునీటి సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నీటి వనరులను శుభ్రంగా ఉంచడం, నీటి వృథాను నివారించడం, ప్రజలకు నీటి సంరక్షణపై అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. వేసవి కాలంలో సాగు, త్రాగునీటి సమస్యల పరిష్కారానికి జిల్లాప్రజలు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 6305646600 సంప్రదించాలని, అలాగే మండల స్థాయిలో తహసిల్దార్ కార్యాలయాలలో సంప్రదించాలని కలెక్టర్ సూచించారుఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జడ్పి సి ఈ ఓ గోవింద్,డిపివో శ్రీనివాస్, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, ఇరిగేషన్ ఎస్ఈ రవీందర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### లింగ నిర్ధారణ పరీక్ష

# చట్టరీత్యా నేరం

### - జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా.హరీష్ జ్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్**

లింగ నిర్ధారణ పరీక్ష చట్ట రీత్యా నేరమని, పరీక్ష చేయించిన వారు, చేసిన వారు, ప్రోత్సహించిన వారు శిల్లార్హులు అవుతారని జిల్లా వైద్య-ఆరోగ్య శాఖ అధికారి డా? హరీష్ రాజ్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయూలు భవన సముదాయంలోని జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా అద్వయిజరీ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్ట రీత్యా నేరమని అన్నారు. జిల్లాలో ప్రస్తుతం 62 స్యానింగ్ సెంటర్లు ఉన్నాయని, ఇందులో 6 ప్రభుత్వ ఆధీనంలో, 47 ప్రైవేట్-సెంటర్లు పని చేస్తున్నాయని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షల నిరోధంపై దృష్టి సారించాలని, పరీక్షలు చేయకూడదని, లింగ, నిర్ధారణ పరీక్ష నిషేధ చట్టంపై ప్రజలకు



అవగాహన కల్పించాలని తెలిపారు. స్కానింగ్ సెంటర్లు వైద్యుల వివరాలు, స్కానింగ్ పరికరాల వివరాలు ఆన్లైన్లో పి.సి.పి.ఎన్.డి.టి.లో నమోదు చేయాలని, స్కానింగ్ గదిలో ఎలాంటి ఫొటోలు ఉండకూడదని, స్కానింగ్ చేయించుకునే వారి వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. జిల్లాలో నూతనంగా 5 స్కానింగ్ సెంటర్న్ అనుమతించడం జరిగిందని తెలిపారు. పుట్టబోయేది ఆడ బిడ్డ, మగ బిడ్డ అని అడుగవద్దని, ఇది చట్ట రీత్యా నేరమని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారికి, చేయించిన వారికి, ప్రోత్సహించిన వారికి 3 సం?ల వరకు జైలుశిక్ష, 50 వేల రూపాయలు. జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. అడ పిల్లను కోల్పోతే ఒక తల్లిని, ఒక ఇల్లాలిని, ఒక బొమ్మను, ఒక సోదరిని, ఒక స్నేహితురాలిని కోల్పోయినట్లేనని, భ్రూణహత్యలను ఆపేద్దాం అడపిల్లను కాపాడుకుందామని అన్నారు. ఆడపిల్లను పుట్టనిద్దాం - బ్రతకనిద్దాం చదవనిద్దాం- ఎదగనిద్దామని తెలిపారు, మంచిర్యాల జిల్లాలో ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, ప్రజలు, వైద్యులు, స్వచ్ఛంద సంస్థలు లింగ నిర్ధారణ పరీక్ష నిరోధంపై నడుము బిగించాలని, అవగాహన కల్పించాలని తెలిపారు. ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేసి ఓల్లయితే 9440586962 నంబర్లో సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు, అనంతరం లింగ నిర్ధారణ పరీక్ష నిరోధం సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. కృపాబాయి, పి.ఓ.ఎన్.సి.హెచ్, డా. రాధిక, డా. రాజకిరణ్, డా. అభినవ్, డా. విక్రమ్, హీల్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ఇబ్రహీం, రాంప్రసాద్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కాంతారావు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### పద్మశాలి అఖిలభారత మహాసభలను

## విజయవంతం చేయండి

**బెల్లంపల్లి, మార్చి 3, సూర్య మేజర్ న్యూస్:**

మార్చి 9న జరిగే 17 వ అఖిల భారత పద్మశాలి మహాసభ మరియు ఎనిమిదవ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభలను విజయవంతం చేయాలని,బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక పద్మశాలి భవనంలో మార్చి 9న ఎగ్జిబిషన్ గ్రౌండ్ నాంపల్లి హైదరాబాద్ లో జరిగే



పద్మశాలి అఖిలభారత మహాసభల గోడపత్రులను మరియు కరపత్రాలను సోమవారం రోజున విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి సంఘం సంయుక్త కార్యదర్శి దీకొండ రాజలింగం, బెల్లంపల్లి పద్మశాలి సేవా సమాజం ట్రస్ట్ ప్రధాన కార్యదర్శిలు ఈగ వెంకటస్వామి, ఆర్థిక కోశాధికారి చిదిరాల భవన ఋషి, కాంగ్రెస్ పార్టీ మాజీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు కంకటి శ్రీనివాస్ లు మాట్లాడుతూ హైదరాబాదులో మార్చి 9న జరిగే మహాసభలకు బెల్లంపల్లిలోని పద్మశాలి కుల బంధువులకు అందరికీ ఆహ్వానం పలకడం జరిగినది. బెల్లంపల్లి నుండి ఈ మహాసభలకు వచ్చే వారి కోసం ఏసి బస్సు ను ఏర్పాటు చేయడం జరుగుచున్నదని, పద్మశాలి కుల బంధువులందరూ ఈ మహాసభలకు రావలసిందిగా ఆహ్వానం పలికినారు. ఈ కార్యక్రమంలో మహిళలు ఎక్కువమంది పాలుపంచుకోవాలని,పద్మశాలి మహిళలు సమాజంలో చాలామంది మహిళలు రాణిస్తున్నారని, సామాజిక, రాజకీయంగా ఎదగాలని ఇలాంటి మహాసభలకు రావడం ద్వారా చాలా అంశాలపై అవగాహన వస్తుందని, పద్మశాలి కుల బంధువులు ఎదుర్కొంటున్న అవరోధాలు ఆటంకాలు ఆటుపోట్లు ఎదురైన సమాజ శ్రేయస్సుకి నిరంతరం పనిచేయడం, కీర్తిశేషులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాబూజీ మార్గదర్శకంలో మనమందరం నడవాలని, పార్టీలకు అతీతంగా పట్టణ పద్మశాలి కుల బాంధవులు అదరూ మహాసభలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమంలో మార్కండేయ ఆలయం అధ్యక్షుడు గుండేటి సతీష్, ఆలయ ప్రచారకులు సుంకే లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి చిదిరాల ఉమా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడాల్లో పథకాలు గెలిచిన పోలీసులకి శాలువాలతో సత్కరించిన- జిల్లా ఎస్పీ గౌష్ ఆలం

**ఆదిలాబాద్ మార్చ్3,సూర్య మేజర్ న్యూస్ :**

మూడవ రాష్ట్రస్థాయి పోలీసు క్రీడలు రెండు నెలల పాటు కరీంనగర్ నందు జరిగిన సందర్భంలో ఆదిలాబాద్ జిల్లా నుండి పాల్గొన్న పోలీసు సిబ్బందికి 8 రంగాలలో 10 పథకాలను సాధించి జిల్లా కీర్తిని




పెంపొందించడం జరిగింది ఈ పది పథకాలను ఏడుగురు సిబ్బంది సాధించడం హర్షనీయం ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఐపిఎస్ స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయంలో సిబ్బందిని ఆహ్వానించి సాధించిన పథకాలను ప్రశంసా పత్రాలను అందజేసి శాలువాతో సత్కరించి అభినందించారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిరంతరంగా కఠోర శ్రమ వల్ల భవిష్యత్తులో మరిన్ని పథకాలను సాధించవచ్చు అని సిబ్బందికి తెలియజేశారు సిబ్బంది అందరూ ప్రతి రోజు వ్యాయామం చేస్తూ, వారు సాధించిన అంశాలలో మరింతగా శ్రమిస్తూ మరిన్ని ఉన్నత స్థాయి పథకాలను సాధించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, ఎన్ చంద్రశేఖర్, సీసీ దుర్గం శ్రీనివాస్, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణా రాష్ట్ర మంత్రి సీతక్క,కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్‌ని కలిసిన కంది శ్రీనివాస రెడ్డి

**ఆదిలాబాద్ ,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి,శ్రీశుసంక్షేమశాఖా మంత్రి సీతక్కతో కలిసి ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి. తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్‌ను కలిసారు. మహారాష్ట్ర వార్ధా లోని సేవాగ్రామ్‌లో జరిగిన ముఖ్య సమావేశానికి వారు హాజరయ్యారు. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుండి మరింత బలోపేతం చేయాలని తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ నేతలకు సూచించినట్టు తెలుస్తోంది. ఇటు ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పార్టీని మరింత పటిష్టస్థితికి చేర్చేలా కృషి చేస్తానని కంది శ్రీనివాస రెడ్డి నేతలకు చెప్పినట్టు తెలిపారు.




## ప్రజావాణి లో 64 దరఖాస్తుల స్వీకరణ

### - అదనపు కలెక్టర్ శ్యామలాదేవి

**ఆదిలాబాద్ , సూర్య మేజర్ న్యూస్**

ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణిలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి వివిధ మండలాల నుండి వచ్చిన దరఖాస్తు చేసిన వారి నుండి అర్జీలను స్వీకరించారు. ఈ



సందర్భంగా వివిధ సమస్యల పై ఆయా శాఖలకు సంబంధించిన దరఖాస్తులు 64 వచ్చాయని తెలిపారు. మున్సిపల్, పంచాయితి, విద్యా, వైద్యం, ఇరిగేషన్, రెవెన్యు, తదితర శాఖలకు సంబంధించిన అర్జీలు స్వీకరించి, సంబంధిత అధికారులను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, రెవెన్యు విభాగం, తదితరులు పాల్గొన్నారు.

## వరస దొంగతనాలతో మండల ప్రజలు ఆందోళన

**గుడిహత్నూర్ ,సూర్య మేజర్ న్యూస్:**

గుడిహత్నూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో గడిచిన మూడు నెలల్లో రాత్రి సమయంలో చాలీచాలని కష్టంలో ఉన్న రైతుల ఎద్దులు, వ్యాపార సముదాయాలు ఎలాంటి చప్పుడు కాకుండా గుర్తుతెలియని వ్యక్తులు వరుస దొంగతనాలు చేస్తున్నారు గ్రామాల్లో ఆగి ఉన్న చిన్న, పెద్ద వాహనాలకు సంభందించిన బేటరీలు, వాహన టైర్లు తీసుకెళు న్నారు. మండల ప్రజలు ఆందోనళ చెందుతున్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖా వారు వెంటనే రాత్రి పుట పెట్రోలింగ్ చేయాల్సిందిగా మండల ప్రజలు కోరుతున్నారు.

## మద్యం మత్తులో ఉపాధ్యాయునిపై బ్లేడుతో దాడి

**కెరమెరి సూర్య మేజర్ న్యూస్**

మద్యం మత్తులో ఓ ప్రధానోపాధ్యాయునిపై బ్లేడుతో దాడి చేసిన సంఘటన సోమవారం మండల కేంద్రంలో కలకలం రేపింది. ఎస్సై గుంపుల విజయకుమార్ తెలిపిన వివరాల ప్రకారం హట్టి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్న మడావి గన్ను విధులు ముగించుకొని మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో బస్సు కోసం ఎదురు చూస్తున్నాడు. అదే సమయంలో మద్యం మత్తులో అక్కడికి వచ్చిన దినేష్ సింగ్ ఆస్పత్రి అడ్రస్ చెప్పాలని కోరాడు. సదరు ప్రధానోపాధ్యాయుడు ఆసుపత్రి చిరునామా తనకు తెలియదని చెప్పగా, దినేష్ సింగ్ గొడవకు దిగాడు. తన జేబులో ఉన్న బ్లేడుతో గన్ను గొంతు పై దాడి చేయడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ప్రథమ చికిత్స అందించి బాధితు మెరుగైన వైద్యం కోసం ఉట్నూరు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## బౌద్ధం ప్రపంచ శాంతి మార్గం

### - భదంతే భంతే ధమ్మా సారధి

**వాంకిడి ,సూర్య మేజర్ న్యూస్**

బౌద్ధం మతం కాదు, అది ప్రపంచ శాంతి మార్గమని అల్ ఇండియా భిక్కు సంఘం ప్రధాన కార్యదర్శి భదంతే భంతే ధమ్మా సారధి పేర్కొన్నారు. సోమవారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించిన బౌద్ధ ధమ్మ దీక్షా శ్రామినేర్ శిబిరం ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రబోధించారు. భదంతే ధమ్మా సారధి మాట్లాడుతూ, బుద్ధుడు చూపిన శాంతి మార్గం నేడు ప్రపంచవ్యాప్తంగా అనుసరించబడుతోందని, ప్రజ్ఞా, శీలం, కరుణ అనే మూడు మూల సూత్రాల ఆధారంగా మనిషి జీవన శైలి ఉండాలని సూచించారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 1956 ఏప్రిల్ 14న నాగపూర్‌లో లక్షల మందికి బౌద్ధ ధమ్మ దీక్షా ఇచ్చారని, ఆయన బోధనలు అనుసరిస్తూ మనం కూడా ఆచరించాలన్నారు. బౌద్ధం అనేది మూఢనమ్మకాలను విడనాడడమేనని ఆయన స్పష్టం చేశారు. అనంతరం భంతే రాహుల్ బుద్ధ వందన, పంచశీలం, దశశీలా పరమితలను బోధిస్తూ, బుద్ధ పూజ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి నాగపూర్ నుంచి భిక్కు బృందం విచ్చేయగా, భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం, రామాబాయి మహిళ మండలి, సిద్ధార్థ యువజన సంఘం ఆధ్వర్యంలో వారికి ఘన స్వాగతం పలికారు. కొండాగే దీక్షా శిబిరం లో మండలానికి చెందిన 30 మంది శ్రామినేర్ దీక్ష స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భంతే వివేక్, భంతే రాహుల్ భోధి, భంతే నిబ్బాన్, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కార్, ఉపాధ్యక్షులు వినీష్ ఉప్రే, కోశాధికారి దుర్గం తిరుపతి, మండల భారతీయ బౌద్ధ మహాసభ అధ్యక్షులు జయరాం ఉప్రే ప్రసంగించారు. అంబేద్కర్ సంఘం నాయకులు దుర్గం సునీల్, కుమార్, ఉపాధ్యక్షుడు దుర్గం హంసరాజ్, బౌద్ధ సంఘం నాయకులు విలాస్, రాజేంద్ర ప్రసాద్, అరుణ్, రోషన్, విజయ్, విఠల్, బలవంత్, నాగ్సేన్, ఇంద్రజిత్, మనోజ్, శివాజీ, జైపాల్, చంద్రామణి, శ్యామ్ రావు దొండుజి, బాలు, ప్రశాంత్, జాడే ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.





సూర్య




## బేటి బచావో బేటి పడావో ప్రాముఖ్యతపై డిగ్రీ విద్యార్థినులతో ఇంటరాక్ట్ అయిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.

**నిర్మల్ మార్చి 3, సూర్య మేజర్ న్యూస్**

బేటి బచావో బేటి పడావో ప్రముఖ్యతపై డిగ్రీ విద్యార్థినులతో ఇంటరాక్ట్ అయిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్





అహ్మద్.బేటి బచావో బేటి పడావో కార్యక్రమం పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం ఆవశ్యకత తెలియజేసేందుకై జిల్లాలోని పలువురు డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థినులతో సోమవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్ విద్యార్థినులను వివిధ అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాలికలు అన్ని రంగాలలో రాణించాలని, జీవితంలో ఉన్నత స్థానంలో నిలవాలని తెలిపారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పరిపాలన విధానం, భవిష్యత్తు ప్రణాళిక, మహిళా సాధికారత ,బేటి బచావో బేటి పడావో ప్రాముఖ్యత, తదితర అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో శిశు సంక్షేమ శాఖ అధికారులు నాగలక్ష్మి, సవిత, మిషన్ శక్తి బృంద సభ్యులు, విద్యార్థినులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


### నవ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన
## మోడల్ పాఠశాల విద్యార్థులు

**మందమర్రి, మార్చ్ 3, సూర్య మేజర్ న్యూస్.**

పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన కల్పించడం కోసం భువనగిరి జిల్లాలోని వన్ డే కిసాన్ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పిఎంఎస్ఆర్ఐ) కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా శనివారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని వన్ డే కిసాన్ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. పర్యటనలో భాగంగా నీటిని నిల్వ చేసే విధానాలను, పొలాలలో నాటు వేయడం, దున్నడం, పండిన పంటను కొయ్యడం, ధాన్యాలు దంచే పరికరాలను, మట్టిలో కుండలు తయారు చేసే నైపుణ్యాలను ప్రత్యక్షంగా సందర్శించి ఆ పనిలో మమేకమయ్యారు. వ్యయసాయం గురించి, అందులో లాభ నష్టాలు, ప్రభుత్వ సాయం, రైతు కుటుంబాన్ని అడిగారు. విద్యార్థుల ప్రశ్నలకు రైతు కుటుంబం ఓపికతో సమాధానమిచ్చారు. రైతులు పంటలను తమ సొంత పిల్లలలాగా చూసుకుంటారని, కష్టనష్టాలు వచ్చినా తాము వ్యవసాయం మాత్రము వదలబోమని వారు స్పష్టం చేసారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ మాట్లాడుతూ గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని, రైతే రాజు అని, రైతు లేనిదే మనకు ఆహారం లేదని, రైతులు సంతోషంగా ఉంటే దేశం మొత్తం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ప్రత్యక్ష అనుభవంతో నేర్చుకోవడంతో మరింత జ్ఞానవంతులుగా తయారవుతారని తెలిపారు. క్షేత్ర సందర్శనతో విద్యార్థులకు మెరుగైన జ్ఞానాన్ని అందించడానికి దోహదపడుతుందని, దీనికోసమే ప్రభుత్వ పాఠశాలలు తోడ్పడతాయన్నారు. వ్యవసాయ క్షేత్ర పర్యటన విద్యార్థులకు ఎంతో లాభదాయకంగా ఉందని, తమ విద్యార్థులకు వ్యవసాయం పట్ల పూర్తి అవగాహన కలిగిందని రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ఆద్యంతం కేరింతలతో, ఉల్లాసంగా, ఉత్సాహంగా వ్యవసాయ క్షేత్ర పర్యటనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




### యాసంగి పంట సాగుకు నీటిని
# చివరి ఆయకట్టు వరకు బందించాలి




### - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలో యాసంగి పంట సాగుకు నీటిని చివరి ఆయకట్టు వరకు అందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ, నీటిపారుదల, విద్యుత్ శాఖల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సాగునీటి శాఖ అధికారులు, వ్యవసాయ, విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువులు, వ్యవసాయ బోరుబావుల క్రింద సాగు అయ్యే యాసంగి పంటలకు సాగునీటిని చివరి ఆయకట్టు వరకు అందించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సీజన్ లో ఒక ఎకరం కూడా ఎండిపోకూడదని, వచ్చే 10 రోజులు చాలా కీలకమైన సమయమని అన్నారు. ప్రాజెక్టుల నుండి చెరువులను నింపాలని, విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా పర్యవేక్షించాలని, సాగు నీటిని చాలా జాగ్రత్తగా వినియోగించుకోవాలని, వృధా చేయకూడదని తెలిపారు. తహసీల్దార్, నీటిపారుదల శాఖ ఎ.ఈ., మండల వ్యవసాయ శాఖ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసుకోవాలని, త్రాగునీరు, సాగునీరురు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. జిల్లాలో గల ప్రతి గురుకులాన్ని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న నూతన మెనూ అమలుపై తనిఖీలు నిర్వహించాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిరోధించాలని, ప్లాస్టిక్ వాడకం కలిగే నష్టాలను ప్రజలందరికీ తెలిసే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని సాగు అయ్యే యాసంగి పంటల కొరకు ఎత్తిపోతల పధరం, ప్రాజెక్టులు,



చెరువులు, బోరుపావుల ద్వారా చివరి ఆయకట్టు వరకు సాగునీటిని అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలను జిల్లా అధికారులు ప్రతి రోజు సందర్శించి నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు విద్యార్థులకు అమలు చేస్తున్న మెనూను పరిశీలించి, వసతి గృహాలలో రాత్రి బస చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాల సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయంతో సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించడం జరుగుతుందని తెలిపారు. టాస్కోర్స్, ఫుడ్ సెక్యూరిటీ శాఖ అధికారులు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి భోజనం, వంట తయారీకి వినియోగించే 'బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలను పరిశీలించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సదావత్ మోతిలాల్, వ్యవసాయ, ఉద్యానవన, నీటిపారుదల శాఖల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి సిఓఈలో ర్యాగింగ్ భూతం

**బెల్లంపల్లి, సూర్య మేజర్ న్యూస్:**

ఉత్తమ విద్యా బోధన, క్రమశిక్షణ కుమార్ పేరుగా నిలిచిన బెల్లంపల్లిలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్సీ (సీవోఈ) కళాశాల గాడి తప్పింది. గురుకులంలో అనైతిక చర్యలు, వికత చేష్టలు గుట్టుగా జరుగుతున్న వైనాలు ఆలస్యంగా వెలుగు చూశాయి. సీనియర్ విద్యార్థులు కొందరు దురాలవాట్లకు ఆకర్షితులై జూనియర్ విద్యార్థులపై ర్యాగింగ్ చేసే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆదివారం రాత్రి ర్యాగింగ్ చేసినట్లు సాక్ష్యం చెప్పిన విద్యార్థిని ఇంటర్మీడియట్ బైపీసీ విద్యార్థులు దాడి చేసి కొట్టగా సోమవారం ర్యాగింగ్ కు గురైన, సాక్ష్యం చెప్పిన బాధిత విద్యార్థి పేరెంట్స్ భౌతిక దాడులకు ఘటన కలకలం రేపింది. సంక్షేమ బాలుర గురుకుల విద్యాలయంలో 8వ తరగతి చదువుతున్న చక్రధర్ అనే విద్యార్థిని ఇంటర్ బైపిసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న



విద్యార్థులు కొందరు ర్యాగింగ్ చేశారు. ఈ ఘటన మూడు నెలల క్రితం జరిగింది. ఎనిమిదో తరగతి విద్యార్థిని సిగరెట్ తాగాలని బలవంతం చేసి చక్రధర్ నోట్లో దౌర్జన్యంగా సిగరెట్ తోశారు. ప్రక్కన ఉన్న టాయిలెట్ గాడ పక్కకు తీసుకువెళ్లి బట్టలు తీయించారు. ఈ ఘటనతో భయపడిన చక్రధర్ ఆ విషయాన్ని ఇటీవల తల్లిదండ్రులకు చెప్పాడు. కంగారు పడిన తల్లిదండ్రులు శనివారం గురుకుల విద్యాలయానికి వచ్చి సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ అంశాన్ని ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీధర్ కు తెలిపారు. పదవ తరగతి విద్యార్థి నితిన్ ను అందుకు సాక్ష్యం చెప్పించారు. ర్యాగింగ్ చేసిన విద్యార్థులు ఇకపై సరిగా ఉంటామని, ఎవరి జోలికి వెళ్ళమని లిఖితపూర్వకంగా బాండ్ పేపర్ రాసి ఇచ్చారని ప్రిన్సిపల్ చెప్పడంతో తల్లిదండ్రులు కోపాన్ని తగ్గించుకొని వెళ్లారు. ఆ విషయాన్ని మనసులో పెట్టుకున్న బైపిసి



విద్యార్థులు ఆదివారం రాత్రి గురుకులం ఆవరణలో అందరి సమక్షంలో కొట్టడంతో తాజా పరిస్థితిలు ఏర్పడ్డాయి. కోపానికి లోనైనా తల్లిదండ్రులు సమూహంగా గురుకుల విద్యాలయానికి వచ్చి ర్యాగింగ్ చేసిన విద్యార్థులపై దాడి చేసి చితకబాదారు. సమాచారం అందుకుని తాళ్ల గురజాల ఎస్సై రమేష్ వచ్చి జరిగిన విషయాన్ని ప్రిన్సిపాల్, పేరెంట్స్ ను అడిగి తెలుసుకున్నారు. చిరు ఘటనలపై ఫిర్యాదు చేస్తే గురువర్గాలపై కేసు నమోదు చేస్తామని చెప్పారు. ర్యాగింగ్ కు పాల్పడిన విద్యార్థుల తల్లిదండ్రులు గురుకులం కు వచ్చాక సదరు విద్యార్థులను ఇంటికి పంపించి వేశారు. ఉపాధ్యాయుల పట్టింపు లేనితనం, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సిఓఈ గురుకులంలో ర్యాగింగ్, భౌతిక దాడుల ఘటనలు చోటు చేసుకున్నాయి.



### నీరు కరువాయే
# సాగు బరువాయే

**కడెం,సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలోని మాసాయిపేట ఎలాగడప పెత్తరపు కొత్త మద్ది పడగ పెద్దూర్ లంబాడి తండా గ్రామాల వరి పంటలకు సదర్ మాట్ కాలువ సాగు నీరు అందక రైతులు నష్ట పోతున్నారు. గత వారం రోజుల నుండి తమ పంట పొలాలకు సాగు నీరు అందక వరి పంటలు ఎండి పోతున్నాయని రైతులు వాపోతున్నారు. నీటి పారుదల శాఖ అధికారులకు తెలిపిన పై విషయమును పట్టించు కోవడం లేదని వారు వాపోయారు.ఇకనైనా సదర్ మట్ కడెం మండల ఆయా కట్టుకు సాగు నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని పై గ్రామాల రైతులు జిల్లా కలెక్టర్ కు నీటి పారుదల శాఖ ఉన్నతధికారులు కోరుతున్నారు.

